తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
01 అక్టోబర్ 2025
పేజీలు : 10

# పకడ్బందీగా మోడల్ కోడ్





**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ, గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమానవళి పకడ్బం దీగా అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశిం చారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం వి.సి కన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం ఎం.పీ.డీ.ఓలు, తహశీల్దార్‌లు, ఎఫ్.ఎస్.టి. బృందాలు, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తనా నియ మావళి అమలు,ఎన్నికల వ్యయం ,ఇతర అంశా లపై వివరించారు. ఎన్నికల నియమ, నిబంధ నలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్ పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి, డి.పి.ఓ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

**రిటర్నింగ్ అధికారులది కీలక పాత్ర**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 30 జనంసాక్షి**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులది కీలక పాత్ర ఉంటుందని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వారి బాధ్యతలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులది చాలా కీలక పాత్ర ఉంటుందని, అందువల్ల ఎన్నికల నియమావళి ప్రతి పేజీ ప్రతి అక్షరాన్ని చదువుకొని అనుమానాలు నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల ప్రవర్తన నియామావళి పకడ్బందీగా అమలు**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 30(జనం సాక్షి)**

జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఎన్నికల అధికా రులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత ఎన్నికల నిర్వహణ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియామవళి యం. సి.సి. పై అవగాహన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమా వలిని కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పక్కా గా అమలు చేయాలన్నారు.

మిగతా 6లో..



# వరద బాధితులకు ప్రభుత్వం అండ

**మంత్రి వాకిటి శ్రీహరి**

**కృష్ణ, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** వరద ఉధృతి వల్ల నీట మునిగి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువ జన శాఖా మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మంగళవారం వరద ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. ఈ మేరకు బాధితులను ఆదు కోవాలని కలెక్టర్‌కు ఫోన్ చేసి మంత్రి ఆదేశిం చారు. కర్ణాటక రాష్ట్రంలో క్లౌడ్ బరెస్ట్ వల్ల కృ ష్ణానది ఉగ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో వరద నీటిని కిందికి వదల టంతో మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలంలోని వాసవి నగర్,కుసుమూర్తి, సుకుర్ లింగంపల్లి (ఎస్కే పల్లి), తంగిడి, హిందూపూర్, ,మారుతి నగర్ ప్రాంతాలు నీట మునిగాయి.వరద ఎక్కువగా వస్తుందని సమాచారం అందుకున్న మంత్రి వాకిటి శ్రీహరి అధికారులు అందరిని ము ందుగానే అలెర్ట్ చేసి తగిన చర్యలు తీసుకో వాలి అని ఆదేశించారు. పరిస్థితులు ఏవిధం గా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ 2008-09 సంవత్సరంలో భారీ వరద వచ్చిందన్నారు. ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడే ఆ స్థాయిలో వరద రావడం జరిగిం దన్నారు. దాదాపుగా 6.5 క్యూసెక్కులకు పైగా వరద నీరు కిందికి రావడం జరిగిందని అన్ని శాఖలను సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి నష్టం జరుగలేదని మిగతా 6లో..



## పరిశ్రమల స్థాపనకు అనుమతులను గడువులోగా మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30(జనం సాక్షి)**

పరిశ్రమల స్థాపనకు అనుమతులను ఆయా శాఖలు గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో పరిశ్రమలపై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 7, షెడ్యూల్ ట్రైబ్ చెందిన వారికి 14, మొత్తం 21 మందికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జి.ఏం.యాదయ్య, ఎల్.డి. ఎం.చంద్ర శేఖర్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్,కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ ఇంజనీర్ సాయి దివ్య,టి.జి. ఐ ఐ సి జోనల్ కార్యాలయం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తాండాలో ఒక విజయగాథ

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - గిరిజన భవన్ నిర్మాణానికి జివో విడుదల**




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30(జనం సాక్షి):** ఏ తాండా లో చూసిన ఒక విజయగాథ ఉంటుందని గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మె ల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లా డుతూ గిరిజనులకు రిజర్వేషన్ అమలైన రోజే 3 కోట్ల రూపాయలతో గిరిజన భవన్ నిర్మాణా నికి జివో విడుదల కావడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నో యేండ్ల పోరాటాల ఫలితంగా గిరిజనులకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేశారని దాని ఫలితంగా ఎంతో మంది గిరిజనులు ఉన్నత పదవులు నిర్వహించారని చెప్పారు. మూడు అంతస్తుల్లో నిర్మాణం చేస్తున్న గిరిజన భవన్‌లో ఒక అంతస్తులో విద్యార్థులు చదువుకోవడానికి మంచి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల కోసం మన మహబూబ్ నగర్‌లో మిగతా 6లో..



## క్రీడాకారిని గడ్డం దివ్యను సన్మానించిన కలెక్టర్

**ఘనపూర్, సెప్టంబర్ 30, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల మరిధిలోని మానాజీపేట గ్రామానికి చెందిన గడ్డం ఆంజనేయులు గడ్డం మణెమ్మ దంపతుల కుమార్తె గడ్డం దివ్య రామ్ రెడ్డి గూడెం సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతూ, గత రెండు సంవత్సరముల నుండి రాష్ట్ర, జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొని ,ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందుకున్నది. సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని మూడో స్థానం పొంది ,మూడోసారి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికై వచ్చే నవంబర్లో ఉత్తరప్రదేశ్ లో జరుగు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటుంది. మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన చాంబర్లో మిగతా 6లో..



# ఆర్య సమాజ్ మందిరంలో దసరా ఉత్సవ బ్రోచర్ ఆవిష్కరణ

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30(జనం సాక్షి):** పాలమూరు పట్టణంలోని ఆర్య సమాజ్ మందిరంలో దసరా ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా దసరా పండుగ బ్రోచర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. బ్రోచర్‌లో ప్రత్యేక పూజలు, హెూమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తి గీతాలు, సంఘ భాగస్వామ్య కార్యక్రమాలు వంటి అంశాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.

# సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం



**ఊర్కొండ సెప్టెంబర్ 30, (జనం సాక్షి)**
ఆపదలో ఉన్న పేదవారికి సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని ఊరుకొండ పేట కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఉర్కొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన మహమ్మద్ ఫర్వీన్, మహమ్మద్ బేబి బేగం, పోలే రమేష్‌లకు మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.84 వేల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయ కులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ఆపదలో సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంద్ పాషా, అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి,వహిదోద్దీన్, మ్యాకల శ్రీనివాసులు,రవీందర్ సాగర్, జంగారెడ్డి, కృష్ణయ్య,అబ్దుల్ కైసార్, యూనిస్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన అఖిలను అభినందించిన కెవిపిఎస్

**వీపనగండ్ల, సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రాజు,వెంకటేశ్వరమ్మ దంపతుల కుమార్తె అఖిల వనపర్తి మెడికల్ కళాశాలలో సాధించినందున కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో అఖిలను ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాతూ నిరుపేద కూలీ కుటుంబంలో పుట్టిన అఖిల ఇంటర్ మీడియట్ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యను చదివి నీట్ లో ఉత్తీర్ణత పొంది వనపర్తి మెడికల్ కళాశాలలో సీట్ పొందటం ఎంతో గర్వకారణం అని అన్నారు. అఖిల వైద్య కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకొని,పేదలకు వైద్య సేవలు అందించి స్ఫూర్తిగా నిలిచి గ్రామానికి, తల్లిదండ్రులకు, సమాజానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శరత్, మురళీ, యుటిఎఫ్ నాయకులు రాముడు,మండల కాంగ్రెస్ నాయకులు ఎత్తం కృష్ణయ్య,నాయకులు రామకృష్ణ కెవిపిఎస్ నాయకులు నవీన్, వెంకటేష్, నాగులు, రఘు, అంబేద్కర్ యూత్ సంఘం సభ్యులు రాముడు, సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలలో గెలిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలి

**– బిజెపి జిల్లా నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్**



**తూప్రాన్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి):**
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలు కైవసం చేసుకోవడానికి పార్టీ కార్యకర్తలు అభిమానులు యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలని రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు బిజెపి జిల్లా నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో మండల మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆద్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడు తూ బీజేపీ పార్టీ బలోపేతం కోసం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం నుండి ఎంపీ టీసీ, జెడ్పిటిసి స్థానాలు కైవసం చేసుకోవాలని దానికోసం ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతు కృషిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ కూచారం మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, భాషబోయిన చంద్రశేఖర్ ,అసెంబ్లీ కన్వీనర్ సాయి బాబా,మాజీ మండల అధ్యక్షులు నరేందర్ చారి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరు ఘటనపై నిజాలు నిగ్గు తేల్చాలి

**- తాజుద్దీన్, యాసీన్‌లను వెంటనే అరెస్ట్ చేయాలి**
**- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ డిమాండ్**




**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 30(జనం సాక్షి):**
మద్దూరు మండలంలో ఇస్లామిక్ ఉగ్రవాదుల అరాచకా లకు ఒక గిరిజన యువకుడు వారి బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోట్ రాసిన ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి నీజాలను నిగ్గు తేల్చా లని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావునామాజీ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షుడు మదన్,చంద్ర శేఖర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రం ఇస్లామిక్ వాదులు అరాచ కాలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకు తాజొద్దిన్, యాసిన్ అనే వారు వ్యాపారం నిర్వహిస్తు అపులు ఇస్తామని ఎరవేస్తూ అమాయక వ్యక్తులను వలలో వేసుకుంటున్నారని అన్నారు. సమగ్ర విచారణ జరిపి వాస్త వాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# గుడుపల్లిలో వీధి లైట్స్ ఏర్పాటు

**- జనం సాక్షి కథనానికి స్పందన**

**మొగుడంపల్లి, సెప్టెంబర్ 30(జనం సాక్షి):** మొగుడంపల్లి మండలంలోని గుడుపల్లిలో అధికారులు వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఈనెల 24న జనం సాక్షి పత్రికలో గుడుపల్లి అంధకారం అనే శీర్షికకు స్పందించిన అధికారులు గూడుపల్లిలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. జనం సాక్షి కథనంతో వీధిలైట్లు ఏర్పాటు చేయడంపై దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్యను వెలుగు లోకి తీసుకొచ్చిన జనం సాక్షికి ధన్యవాదాలు తెలిపారు.






# 'స్థానిక' రిజర్వేషన్లలలో ఓసీలకు అన్యాయం



**– రెడ్డి సంఘాల మండల కన్వీనర్ జే. మల్లారెడ్డి**

**కొమురవెల్లి(జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు చేపట్టిన రిజర్వేషన్ల ప్రక్రియలో ఓసీలకు అన్యాయం జరిగిందని మండల రెడ్డి సంఘాల కన్వీనర్ జోర్రిగల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని అయినాపూర్‌లో రెడ్డి సంఘాల నాయకు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఓసీల కు స్థానిక సంస్థల రిజర్వేషన్లలో సముచిత స్థానాలు దక్కలేదని తెలిపారు. మండలంలో ఓసీలు అధికంగా ఉన్న గ్రామ పంచాయతీల ను బీసీలకు కేటాయించి బీసీలు పెద్ద మొత్తం లో ఉన్న గ్రామాన్ని ఓసీలకు రిజర్వ్ చేశారని చెప్పారు. రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు సక్రమంగా నిర్వహించలేదని, రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో తప్పుల తడకగా ఉందని, రాష్ట్రవ్యాప్తంగా రిజర్వేషన్లు ఇదే తరహాలో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి రిజర్వేషన్ల ప్రక్రియలో చేర్పులు మార్పులు చేయాలని సూచించారు. దండ్యాల దుర్గారెడ్డి, ఊడెం పులిందర్ రెడ్డి, దండ్యాల వెంకటరెడ్డి, వల్లపు రెడ్డి వెంకట్ రెడ్డి, ఆలేటి బాల్ రెడ్డి , సంపత్ రెడ్డి, దండ్యాల లక్ష్మారెడ్డి చల్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

**- శ్రీ రాజరాజేశ్వర ఆలయ పూజారి శెట్టె యాదగిరి**

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 30 :** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పూజారి శెట్టె యాదగిరి అన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మండలంలోని రాం పూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాల యం వద్ద ప్రతిష్టించిన దుర్గ మాత అమ్మ వారికి మంగళవారం ప్రత్యేక అలంకరణ చేపట్టి పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ పూజారి శెట్టే యాదగిరి ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లిం చుకున్నారు. ఈ మేరకు భక్తులకు తీర్థ ప్రసా దాలతో పాటు మహా అన్నదానం చేయగా పెద్ద ఎత్తున స్వీకరించారు. 50కేజీల బియ్యాని అందజేసిన బొప్పనపల్లి బాలేష్‌ను అభినందించారు.



# దుర్గాదేవి అలంకరణలో అమ్మ వారు భక్తులకు దర్శనం



**శ్రీ దుర్గా దేవిగా బంగారు మైసమ్మ తల్లి**

**జడ్చర్ల, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమం లో భక్తులు నాగరాజు హరిప్రియ, రంజిత్ అనీషా దంపతులు, లక్ష్మి, సాయిప్రియ, ఐన, దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహే శ్వరి, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక, గుండు చంద్రశేఖర్ నాగమణి దంపతులు, యాదగిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు**



**మాగనూర్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** మాగనూర్ మండలం వడ్వాట్ లో మంగళవారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి శ్రీనివాస్ మాట్లా డుతూ పంచ పరివర్తన్‌తోనే సమాజంలో మార్పు సాధ్యమని అన్నారు. శంకరోళ్ళ రవికుమార్, అశోక్, నర్సింహులు,రాజేశ్వర్ రెడ్డి,కిష్టప్ప,సుదర్శన్, వాకిటి శ్రీను,రాకేష్ గౌడ్,శివరాం,వసంత్ రెడ్డి,కర్నాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలందరిపై దుర్గామాత కరుణాకటాక్షాలు**

**- భజరంగ్ దళ్ నారాయణ పేట జిల్లా సహా సంయోజక్ భీమేష్**




**మక్తల్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో, ఆయురారో గ్యాలతో విరాజిల్లాలని భజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ భీమేష్ ఆకా oక్షించారు. మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఛత్రపతి శివాజీ నగర్ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద భజరంగ్ ప్రఖండ సంయోజక్ రాహుల్ ఆధ్వర్యంలో ఆయుధ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా భజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ భీమేష్, హాజరై ప్రత్యేక పూజలు, అనంతరం ఆయుధపూజ, నిర్వహించారు. ప్రఖండ సహ సంయోజక్ మూర్తి, నాగరాజ్, అక్షయ్, వంశీ, అరవింద్, విశాల్, ఆనంద్ నిర్వాహకులు పాల్గొన్నారు.

**ఘనంగా దుర్గాష్టమి వేడుకలు**

**- ఆచారం పాటించిన ఖత్రి సమాజం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మంగళవారం దుర్గాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా ఖత్రీ కులస్థులు దుర్గాష్టమిని అత్యంత పవిత్ర పండుగగా భావిస్తు ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ సారి కూడా దేవి నవరాత్రులను తొమ్మిది రోజులు పవిత్రంగా ఉపవాసాలతో అమ్మవారిని కొలిచారు. సాంప్రదాయ ఆచారంగా వస్తున్న ప్రకారం దుర్గాష్టమి, మంగళవారం అర్ధరాత్రి అమ్మవారికి గొర్రెలను బలిచ్చి నైవేద్యం సమర్పణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సారి ఒక్క నారాయణపేట పట్టణంలోనే ఖత్రి కులస్థులు ప్రతి ఇంటికి ఒక గొర్రె చొప్పున దాదాపు 3వందలకు పైగా అమ్మవారికి గొర్రెలను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.వాటిని కర్ణాటకలోని అమీన్ ఘడ్ నుంచి కొనుగోలు చేసుకు వచ్చారు.

**శ్రీ దుర్గా దేవి అలంకారంలో వాసవి మాత**



**మల్దకల్ సెప్టెంబర్ 30(జనం సాక్షి)** దసరా నవరాత్రి ఉత్సవాలు మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాల యంలో అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ చారి,రవిచారి,చైతన్య, ప్ర ద్యుమ్నలు విశేష పూజలు, హెూమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. దాతలు నరహరి సూరిబాబు అండ్ సన్స్,బిల్లు కంటి అమర్నాథ్ అండ్ సన్స్,గనేకల్ రామకృష్ణ అండ్ సన్స్,గట్టు డాక్టర్ గుప్తా,డాక్టర్ నరహరి రామాంజనేయులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు నిర్వహించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు నాగరాజు పాల్గొన్నారు.

**చాముండేశ్వరి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**చిలప్ చేడ్,30సెప్టెంబర్ జనంసాక్షి :** దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులో మంజీర నది తీరాన వెలసిన శ్రీ చాముండేశ్వరి మాతను దర్శించుకున్న నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో అర్చకులు ఏర్పాటు చేసిన 8వ రోజు ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండల పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి, దుర్గా రెడ్డి, కిషన్ రెడ్డి, ఎం సి విట్టల్, జగన్మోహన్ రెడ్డి, సయ్యద్ హుస్సేన్, షఫీ, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్, ఎల్లం, మనోహర్ రెడ్డి,సుధాకర్, వీరస్వామి, మల్లయ్య, భీమయ్య, హనుమంతు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**నవరాత్రి ఉత్సవాలలో అన్నదానం**

**- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాళ్ల శేఖర్ నాగలక్ష్మి దంపతులు**



**రేవల్లి, సెప్టెంబర్ 30 (జనంసాక్షి)** రేవల్లి మండలంలోని అన్ని గ్రామాలలో దేవి నవరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని తల్పునూర్ గ్రామంలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర శ్రీ వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నధాన కార్యక్రమం నిర్వహించిన దాత కాళ్ల శేఖర్, నాగలక్ష్మి దంపతులు అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు కాళ్ళ శేఖర్ నాగలక్ష్మి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**దేవి కృపా కటాక్షాలు ప్రజలపై ఉండాలి : మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**

**జోగిపేట సెప్టెంబర్ 30(జనం సాక్షి)** దేవి కృపా కటాక్షాలు అందోల్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వారిని చల్లంగా చూడాలని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్ దుర్గాదేవిని కోరారు శరన్నవరాత్రి ఉత్సవములో భాగంగా జోగిపేట పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద స్నేహ, సిరి, మాత యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ భవానీ మాత మంటపంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు వారి వెంట టిఆర్ఎస్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం, మాజీ ఎంపీ పి బాలయ్య టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మి కాంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగా గౌడ్, చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, శంకరయ్య, జి. శ్రీనివాస్, కరుణాకర్, సటికే రాజు, దాసరి దుర్గేశ్, మొగులయ్య దిలీప్ జైన్, రమణ, నిరుడి లక్ష్మణ కార్యక్రమం లో పాల్గొన్నారు వీరికి ఉత్సవ కమిటీ నిర్వాహకులు పులుగు గోపాల్ ఆయనకు ఘన సన్మానం చేశారు

**శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు**





**రాయికోడ్, సెప్టెంబర్ 29,(జనం సాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ ముమ్మాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీ సరస్వతి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయ అర్చకులు సకారాం జోషి, సందీప్ జోషిలు పూజా నిర్వహించారు.

**అమ్మవారి ఆశీస్సులతో అందరం బాగుండాలి**

**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 30 జనం సాక్షి** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయు రారోగ్యాలతో బాగుండాలని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు. రాజపేట, ఏదుల, చెన్నారం, గోపాల్పేట, పొల్కేపహాడ్, బుద్దారం గ్రామంలో శరన్నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గ మాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. గ్రామస్తుల కోరిక మేరకు ఏదుల గ్రామంలోని పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాననీ,ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, ఏదుల గ్రామ కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, నాయకులు కొంకి వెంకటేష్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్, సురేష్ గౌడ్, సురేందర్, జానకి రాములు, రమేష్, శివన్న, అబ్దుల్లా, అచ్యుత రామారావు, తదితరులు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..**



**చారకొండ సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద అంగరంగ వైభవంగా పూజలు నిర్వహి స్తున్నారు. దుర్గా దేవి వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుండగా స్కూల్ గ్రౌండ్‌లో నెలకొల్పిన అమ్మవారు అవతారంలో భక్తులకు దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి శిరసనగండ్ల కిరణ్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ నిర్వహించి అమ్మవారికి సిరాపురి , పులిరా, స్వీట్ రైస్ నైవేద్యాన్ని అందించారు.

**దేవి శరన్నవరాత్రుల్లో శివపార్వతుల కళ్యాణం**

**చిలప్ చేడ్,30సెప్టెంబర్ జనంసాక్షి :** మండలంలోని గౌతాపూర్ గ్రామంలో మంగళవారం నాడు దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 8వ రోజు దుర్గాభవాని మండపంలో తాజా మాజీ సర్పంచ్ స్వరూప విట్టల్ దంపతుల ఆధ్వర్యంలో శివ పార్వతులు కళ్యానోత్సవం ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ స్వరూప విట్టల్, భవాని స్వాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.










## నీట్ ఫలితాలలో సత్తా చాటిన కురువ క్రిష్ణ

**- విద్యార్థిని సన్మానించిన గ్రామ ప్రజలు**

**మల్దకల్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మంగళవారం మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన కురువ తిములమ్మ కురువ జయన్న దంపతులు కుమారుడు కురువ క్రిష్ణ ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి ఆదిలాబాద్ జిల్లా మెడికల్ కాలేజీలో సీటు సాధించారు. గ్రామంనుండి మొట్టమొదటిసారిగా మెడిసిన్‌లో ఎంబిబిఎస్ సీట్ సాధించడం పట్ల ఉలిగేపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి గ్రామంలో విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించాలని భీముడు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భీముడు,హనుమంతు, జంగిలన్న, జైపాల్, తిమ్మారెడ్డి, టమాట తిమ్మప్ప, నర్సింలు,కురవనాగప్ప,గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందుతుడికి రిమాండ్

**రేవల్లి, సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన ఆవుల అశోక్ సాగర్ తండ్రి తిరుపతయ్య, వయసు 26 సంవత్సరాలు, పాటి గడ్డ తండా, బుద్దారం గ్రామాలలో జరిగిన దొంగతనం కేసులలో నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరు పరిచగా రిమాండ్ విధించారు. నిందితుడి నుండి ఒక వీవో ఫోను, వెండి కాళ్ళ పట్టీలు స్వాదీనం చేసుకున్నట్లు గోపాల్ పేట ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## వర్షానికి కూలిన ఇంటి పై కప్పు

**- ఆస్థి నష్టం**



**భిల్లా ఘనపూరం, సెప్టంబర్, 30 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని సోమవరం రాత్రి కురిసిన వర్షానికి ఇంటి పై కప్పు కూలిన సంఘటన మండల కేంద్రం లోని కుమ్మరి వీధిలో చోటు చేసుకుంది. వివరాలకు వెళితే అనిత భర్త విజయ్ నలభై ఎళ్లా క్రితం నిర్మించిన ఇంటిలో నివాసం ఉంటున్నారు. కాగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు పైకప్పు ద్వారా గదులలోకి వర్షపు నీరు వస్తుండటంతో రెండు రోజుల క్రితమే బంధువుల ఇంటిలోకి మకం మార్చారు సోమవారం కురిసిన వర్షానికి ఇంటి పై కప్పు భాగం పూర్తిగా నేలపట్టం అయ్యింది. పై కప్పు పూర్తిగా కులాదంతో కుటుంబ సభ్యులకు ప్రస్తుతం గుడు లేకుండా పోయింది ప్రభుత్వం ఆదుకొని సహాయం చెయ్యాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పెంపు త్వరితగతిన అమలు చేయాలి

**- తాసిల్దార్ రాజుకు వినతి**

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**
వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పెంపు త్వరితగతిన అమలు చేయాలని శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ రాజుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల దివ్యాంగులు బలమోని ఆంజనేయులు, గువ్వల మధు,టి రవి,చంద్రశేఖర్, కావలి లక్ష్మణ్,భాస్కర్, పెంటయ్య,గుంటి పెంటయ్య,వడ్డే వెంకటయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# దేశీయ క్రీడలను ప్రోత్సహించాలి : సంతోష్ రావు

**కోనాపూర్‌లో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం**




**కొల్చారం సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :**
అంతరించిపోతున్న దేశీయ క్రీడలైన కబడ్డీ హాకీ వాలీబాల్ లాంటి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు సంతోష్ రావు అన్నారు. తన సొంత నిధులతో మంగళవారం కోనాపూర్ లో దసరా పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన కబడ్డీ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత క్రికెట్, సెల్ఫోన్ ల మోజులో పడి దేశీయ క్రీడలైన కబడ్డీ ఆడటం మానివేశారన్నారు. అంతరించిపోతున్న క్రీడల్లో కబడ్డీ చేరకుండా ఉండాలంటే ఇలాంటి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసమే ప్రతి ఏటా గత నాలుగు సంవత్సరాలుగా కోనాపూర్‌లో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గ్రామానికి చెందిన యువజన సంఘాల సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కొల్చారంలో రెండు పాడి గేదెలు మృతి



**కొల్చారం సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెలు మృతి చెంది నువ్వు రెండు లక్షల రూపాయల నష్టంతోపాటు రైతు ఉపాధి కోల్పోయిన సంఘటన మంగళవారం మండల కేంద్రమైన కొల్చారంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎండుగుల దుర్గయ్య తన పాడి గేదెలను మేపడానికి తిరుమలయ్య గుట్ట సమీపంలోని తిరుమలయ్య కుంట వద్దకు మంగళవారం వెళ్లగా తిరుమలయ్య కుంట శిఖంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద నీరు నిలిచి ఉండడంతో విద్యుత్ ఘాతానికి గురై రెండు పాడి గేదెలు మృతి చెందాయి దీంతో రెండు లక్షల రూపాయల నష్టం జరగగా రైతు ఉపాధి కోల్పోయాడు. ప్రభుత్వపరంగా దుర్గయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.



## వీధి కుక్కల నుండి చిన్నారులను కాపాడండి

**- మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ**

**నారాయణపేట సెప్టెంబర్30 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని 3వ వార్డు శ్రీనగర్ కాలనీ, శాసన్ పల్లి రోడ్డు, గాంధీ నగర్ ,సింగర్ వీధులలో కుక్కల బెడద ఎక్కువ అయ్యిందని వాటి నుండి చిన్నారులను కాపా డాలని ఆ వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులను కోరారు. వీధిలో కుక్కలతో పాటు పిచికు్క కలు సైతం తిరుగుతున్నా యని వాటిని పట్టుకోవాలని అధికారుల దృష్టికి తీసుకుపో యినట్లు ఆమె గుర్తు చేశారు. అంతేకాక చిన్నారులు ఒంటరి గా వెళుతున్నారని వారిపై దాడి చేసే అవకాశాలు ఉన్నా యని వెంటనే కుక్కలను పట్టుకోవాలని అన్నారు. వాటి అరుపులతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఆ వీధి ప్రజలు ఎదుర్కొంటు న్నారని ఆమె అన్నారు. అంతేకాక రేబిస్ వ్యాధి రోజురోజుకు కుక్కల నుండి పెరుగుతుందని దీని ద్వారా చిన్నారులకు సోకే అవకా శాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కుక్కలను పట్టుకుని వాటికి చికిత్సలు నిర్వహించాలని కోరారు.

# దసరా ఉత్సవాన్ని వియజయవంతం చేయాలి



**- ఉత్సవ నిర్వాహకులు గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ**

**చేర్యాల సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :**
అక్టోబర్ 2న గురువారం జరిగే విజయదశమి ఉత్సవాన్ని వియజయవంతం చేయాలని ఉత్సవ నిర్వాహకులు గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ చేర్యాల మున్సిపల్ ప్రజలకు పిలుపునిచ్చారు. దసరా ఉత్సవాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవడానికి మంగళవారం గ్రామపెద్దలతో, వివిధ కులసంఘాల తో సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని గ్రామదేవత గడిమైసమ్మ వద్ద (బొడ్రాయి) దసరా రోజు సాయంత్రం 4 గంటలకు సంప్రదాయంగా వస్తున్న ఆయుధపూజ తదనంతరం గుడిచెరువు వద్ద శమీపూజ నిర్వహించడానికి ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని ఆయన తెలియజేసారు. అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఆడెపు చంద్రయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, ముస్త్యాల బాలనర్సయ్య, పూర్మ ఆగంరెడ్డి, ఉపేందర్ రావు, ఆముదాల మల్లారెడ్డి, అవుశర్ల యాదయ్య, పాల లక్ష్మీనారాయణ, మంచాల చిరంజీవులు, మల్లిగారి యాదగిరి, యాట యాదగిరి,బండి సుదర్శన్, తాడెం వెంకటయ్య, జహంగీర్, మెర్గోజు లక్ష్మీనారాయణ, తుమ్మలపల్లి సంజీవులు, బండ్ల లక్ష్మయ్య, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాలు**

**నంగునూర్, సెప్టెంబర్ 30(జనం సాక్షి)**
నంగునూరు మండల తిమ్మాయ పల్లి గ్రామంలో మంగళవారం రోజు,నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలతో అమ్మ వారికి కుంకుమ అర్చన ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా హను మాన్ సేవాసమితి ఆధ్వర్య లో పురోహితులు అజయ్ శర్మ, పవన్ కుమార్ శర్మ సమక్షంలో సప్తశతి చండీయాగం నిర్వహిం చారు. అనంతరం దాతలు గంగసాని భాస్కర్ రెడ్డి, చల్లారం వెంకట కృష్ణారెడ్డి ల సహకారంతో అన్న సంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. నవయుగ యూత్ అసోసియేషన్ కమిటీసభ్యులు, హనుమాన్ సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి

**- పంటల వివరాల నమోదు తప్పనిసరి - జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి**



**నంగునూరు సెప్టెంబరు 30 (జనం సాక్షి)**
యూరియా పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని సిద్ధిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి పేర్కొన్నారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం -1ని తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ (నిల్వ), పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లో నమోదైన ప్రకారం ఎరువులు ఉన్నదీ లేనిదీ పరిశీలించారు. యూరియా పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. యూరియా పంపిణీ సజావుగా అయ్యేటట్లు దృష్టి సారించాలని సూచించారు. ఎరువుల దుకాణాల్లో స్టాక్ వివరాలను క్రమం తప్పకుండా ప్రదర్శించాలని చెప్పారు. స్టాక్ రిజిస్టర్ లను నిర్వహించాలని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు కారంపూరి శ్రీనివాస్ కు సూచించారు. అనంతరం అంతర్జాలం ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన పంట సాగు వివరాలను నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో తనిఖీ చేశారు. సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి ప్రతి రైతు పంట సాగు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలిపారు. పంటల వివరాల నమోదు ఆధారంగానే రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి గీతతో పునః తనిఖీలో భాగంగా రైతుల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. క్లస్టర్ల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన రైతుల పంటల సాగు వివరాలను ప్రతి వారం పునః తనిఖీ చేస్తామని చెప్పారు. పునః తనిఖీలో భాగంగా ఘనపురం గ్రామంలో 15 సర్వే నెంబర్లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పంటలను సందర్శించినట్లు తెలిపారు. రైతులు తమ పంట సాగు వివరాలను నమోదు చేసుకోవడం తప్పనిసరి అని చెప్పారు. పంట సాగు వివరాల నమోదు ఆధారంగానే పంట నూర్పిడి అయిన తరువాత ధాన్యం కొను గోళ్లు ప్రభుత్వం చేపడుతుందన్నారు. పంట సాగు వివరాలను నమోదు చేసుకోక పోతే ధాన్యం విక్ర యాల సమయంలో రైతులు ఇబ్బందులు ఎదు ర్కొనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత, పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 30(జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి, ఉచిత పశువైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్. పి. వెంకటేశ్వర్లు మహబూబ్‌నగర్ జిల్లా క్రీప్ కో సంస్థ సహకారంతో పశు వైద్య సిబ్బంది నిర్వహించారు. గ్రామాల్లో వ్యవ సాయం అభివృద్ధి కావాలంటే పశు సంపద తోడు ఉంటేనే రైతు కుటుంబాలు ఆర్థికంగా మేలు జరుగుతాయని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్. పి. వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీప్ కో సంస్థ ప్రతినిధులు రవికుమార్, పశువైద్య గద్వాల మండల పశువైద్యాధికారి డాక్టర్ అర్పిత ,మానోపాడు పశువైద్యాధికారి డాక్టర్ పుష్పలత ,అయిజ డాక్టర్ మల్లేష్ ,డాక్టర్ హరిప్రియ ,వెటర్నరీ అసిస్టెంట్ ప్రభాకర్ గోపాలమిత్రలు రామాంజనేయులు, ప్రభాకర్ గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో ఘనంగా బతుకమ్మ, దసరా సాంస్కృతిక ఉత్సవాలు





**వీపనగండ్ల సెప్టెంబర్ 30 (జనం సాక్షి) :** బొల్లారం గ్రామ బండి యాదగిరి దసరా ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో కోలాటం, నాటికలు, పద్యాలు, భరతనాట్యం, కూచిపూడి, జానపద కళాకారుల పాటలు, జానపద నృత్యాలు, ఏకపాత్రా అభినయం, ఇతర కళా నృత్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ కన్వీనర్ ఎం నాగిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఎండి జబ్బర్, నాయకులు భాస్కర్ రెడ్డి, ఎం కృష్ణయ్య, బాల్ రెడ్డి, ఏ లక్ష్మి మాట్లాడుతూ బొల్లారం గ్రామం లో తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యో ధుడు ప్రజా కళాకా రుడు బండి యాదగిరి పేరుమీద ప్రజా కలలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈ గ్రామంలో ఉత్సవాలు నిర్వహి ంచడం అభి నందనీ యమని అన్నారు. నిర్వాణ కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, బాల గౌడ్,ఎం వెంకట్ స్వామి, శివ, కురుమయ్య, నాగ రాజు, వెంక టేష్, మహబూబ్ సాని, మౌలాలి, జక్కుల ఆశన్న, శేఖర్ రెడ్డి, ఎల్ఐసి వెంకటస్వామి, రాణి ,చిట్టెమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా రామానంద చటర్జీ వర్ధంతి

**కౌడిపల్లి సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో భారతదేశ మొట్టమొదటి పాత్రికేయ పితామహుని వర్ధంతి వేడుక సందర్భంగా గత రెండు సంవత్సరాల క్రితం ఆయన పేరుతో ఏర్పాటు చేసిన రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ క్లబ్ అధ్యకుడు నాగరాజు చారి, జర్నలిస్టులు చటర్జీ 82,వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీవో పుణ్యదాస్, ప్రజా ప్రతినిధులు రాజీవ్ రెడ్డి, పోల నవీన్, హాజరయ్యారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు రవికుమార్ గౌడ్, సత్యనారాయణ, మధు, శ్రీశైలం, కృష్ణ, జామిరోద్దీన్, రమేష్, ప్రవీణ, శ్రీ శైలం, ఆకుల యాదగిరి, ప్రజా ప్రతినిధులు సందీప్ కుమార్, పురుషోత్తం, తో పాటు తదితరులు పాల్గొన్నారు.






## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వీణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(జనం సాక్షి):** నారాయణపేటకు చెందిన వీణ గ్రూప్- 1లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపిక అయి మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేశారు. అనంతరం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వీణ కలెక్టర్ నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

# మృతుల కుటుంబాలకు అండగా ధ్యాప నిఖిల్ రెడ్డి



**ఊర్కొండ సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**
మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాదుగుల ఎల్లమ్మ, చిన్న బాలుడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తు కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000/-చొప్పున పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెల్ల చెన్నయ్య, యువ నాయకులు మధు రెడ్డి, వసీం, జంషీద్, అంజి, ప్రశాంత్, కృష్ణ, హరీష్, డిఎన్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి చేనులో జారిపడి వ్యక్తి మృతి

**మిడ్జిల్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**
వరి చేనులో పురుగుల మందు కొట్టడానికి వెళ్లిన వ్యక్తి వరి చేనులో కాలుజారి పడిపోయి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన రావుల బాలస్వామి (35) అదే గ్రామానికి చెందిన పెద్దాపురం యాదయ్య పొలంలో వరి చేనుకు పురుగుల మందు పిచికారి చేయడానికి మందు డబ్బా పంపును తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యంలో అనుకోకుండా పట్నం శంకర్ వ్యవసాయ వరి పొలంలో కాలుజారి బోర్ల పడిపోయాడు. చుట్టుపక్కల పొలం వారు గమనించి వచ్చి చూడగా అప్పటికే మృతి చెందాడు. మృతుని భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.



## వరద బాధితులకు ప్రభుత్వం అండ

తెలిపారు. అయిన సరే ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలనీ ముఖ్యంగా యువత ఏం అవుతుందని ఏమరుపాటుగా ఉండకూడదన్నారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలను అందరిని గుడే బల్లూరు ప్రభుత్వ పాఠశాల, మేరి పాఠశాలల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించారు. వరదల వల్ల పంట నష్టం బాగా జరిగిందనీ వరద తగ్గిన తరువాత నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు ఎమ్మార్వోకు ఆదేశించారు. నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది అన్నారు.

## క్రీడాకారిని గడ్డం దివ్యను సన్మానించిన కలెక్టర్

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర గెలుపునకు కృషి చేసినది, వనపర్తి జిల్లా నుండి క్రీడల్లో రాణించినందుకు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈనెల 30న గడ్డం దివ్యను అందుకు కృషి చేసిన విశ్రాంత పిఈటి గోపాలమును ఘనంగా సన్మానించి అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో పై చదువుల కొరకు, ఉద్యోగాలలో ప్రశంసా పత్రాలు ఉపయోగపడతాయని ఆయన తెలుపుతూ, భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్ విశ్రాంత పిఈటి బి.గోపాలం, తండ్రి గడ్డం ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే వనపర్తి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా బాలాజీ పేట గ్రామానికి చెందిన జాతీయ స్థాయి క్రీడాకారిని గడ్డం దివ్యను అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. చంద్రశేఖర్, ఎం. రామచంద్రమ్మ, జిల్లా స్కూల్ గేమ్స్ ప్రధాన కార్యదర్శి కుమార్, ఇతర క్రీడా సంఘాల బాధ్యులు మన్యం, కురుమయ్య ,మధు తెలంగాణ టెన్ని క్రైట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి .గోపాలం, గడ్డం దివ్యను ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో దివ్య తండ్రి గడ్డ మంజనేయులు పాల్గొన్నారు.

## ప్రతి తాండాలో ఒక విజయగాధ

ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు, ఎటిసి సెంటర్లను తేవడం జరిగిందన్నారు. ఈ కళాశాలలో మన పిల్లలను చేర్పించి నైపుణ్య శిక్షణలలో తర్ఫీదు ఇప్పించా లని తద్వారా వారికి ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు. అనంతరం గిరిజన భవన్ నిర్మాణానికి సంబంధించిన జివో కాపీని పాత్రికేయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు ఆర్ శేఖర్ నాయక్, రఘు నాయక్, లింగం నాయక్, కె.శేఖర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, తులసి రామ్ నాయక్, కిషన్ నాయక్ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పోస్టులు మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని మంత్రికి వినతి

**మక్తల్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**

తెలంగాణ గురుకుల నియామక సంస్థ ద్వారా భర్తీ చేసే వివిధ గురుకులలో ఖాళీలుగా మిగిలిన ఉన్న గురుకుల ఉద్యోగాల భర్తీ హైకోర్టు తీర్పు ప్రకారం తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి గురుకుల అభ్యర్థులు వినతి పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకొనిపోయి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అవరోహణక్రమంలో భర్తీ చేయక పోవడం వలన 1800 మంది మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా హైకోర్టు తీర్పు గౌరవించి ఖాళీలుగా మిగిలిన పోస్టులు తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.నర్సింహా, శివరాజ్, అలీం పాషా, చెన్నారెడ్డి, రాకేష్, సుహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా మోడల్ కోడ్




సమావేశంలో అద పు కలెక్టర్ నర్సింగరావు, భూ సేకరణ ప్రత్యే క డిప్యూ టీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీవో అలివేలు, డీఎస్పీ మొగులయ్య, డిపిఒ నాగేం ద్రం, నోడల్ అధికా రులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

**ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు**

**- కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30(జనం సాక్షి):**

స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నికల నిర్వహణ పై మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ మీడి యా సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల



నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పాల్గొన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో**

**సెప్టెంబర్ 30(జనం సాక్షి):**

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలుపాటిస్తూ



లోకల్ బాడీ ఎన్నికలను పక డ్బందీగా, ప్రశాంతంగా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫ రెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై అదనపు రెవిన్యూ కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్‌తో కలిసి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుం డాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమై నవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. సమావేశంలో ఎస్‌డిసి రాజేందర్ గౌడ్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, జెడ్పీ సీఈఓ మొగులప్ప, సీపీవో యోగానంద్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):**

ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయపు వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో వచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించరాదని పలు సూచనలు చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే నేరుగా 9391942254 ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఎన్నికలకు సహకరించాలి**

**- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ - రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

**గద్వాల నడిగడ్డ సెప్టెంబర్ 30(జనం సాక్షి)**

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కోరారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని కల ప్రవర్తన నియమావళి పై ప్రతి గ్రామంలో ఆ యా రాజకీయ పార్టీలకు చెందిన కనీసం ఒక్కొక్క కార్యకర్తకైనా అవగాహన కలిగించాలన్నారు. స మావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిపిఓ నాగేంద్రం, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



**స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి**

**- కలెక్టర్ పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 30(జనం సాక్షి):**

స్థానిక. సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకా రం అందించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో ఎస్ డీ సి రాజేందర్ గౌడ్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని నిబంధనలను క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జెడ్పీ సీఈఓ మొగులప్ప, డీఎస్పీ నల్లపు లింగయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు









**- దుర్గాదేవి అలంకరణలో అమ్మ వారు భక్తులకు దర్శనం**

**- దేవాలయం ట్రస్ట్ చైర్మన్ పౌండర్ జూలూరు రమేష్ బాబు**

**కల్వకుర్తి సెప్టెంబర్ 30 (జనం సాక్షి) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత తొమ్మిది రోజులుగా కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. మంగళవారం శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శనమిచ్చారు. చండీ మహా హెూమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవిలు తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**దుర్గాదేవి నమోస్తుతే..**

**ఘనంగా కొనసాగుతున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు**

**నారాయణపేట సెప్టెంబర్30 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా వ్యాప్తంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నారాయణపేట పట్టణంలోని వైష్ణవిదేవి ఆలయంలో ఉత్సవాల్లో భాగంగా తోమ్మిదవ రోజు మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన వైష్ణవిదేవి అమ్మ వారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నారాయణపేట మండలంలోని సింగారం శ్రీగిరి పీఠంపై కొలువైన భవానీమాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తోమ్మిదవ రోజు మహిషాసుర మర్థినిగా దర్శనమిచ్చిన భవానీమాత అమ్మవారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, పుష్పాలంకరణ,హెూమం, మహామంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో



అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలను శాలువలతో సన్మానించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆలయ నిర్వాహకులు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇటు గ్రామ నడిబొడ్డున కొలువుతీరిన దుర్గామాత మండపంలో అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పెద్ద మల్లప్ప, అనంతరామ్, కొత్తకాపు గోపాల్ రెడ్డి, చంద్రకాంత్, వెంకటప్ప, పుల్లక్ బస్సప్ప, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 30 జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని, దుర్గామాతకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలను చేసి దర్శించుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు





గోపాల్పేట పెబ్బేరు మండలాలలో దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెబ్బేరు మండలం, పెబ్బేరు పట్టణం నాయకులు సాదరంగా ఆహ్వానించి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడారు. మండల అధ్యక్షులు వనం రాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రేస్వామి నందిమల్ల అశోక్, తదితరులు ఉన్నారు.



**పూజలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే**

**పాపన్నపేట, సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వనదుర్గా క్షేత్రంలో అట్టహసంగా జరుగుతున్నాయి. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఏడుపాయల ఆలయ రాజగోపురం,గోకుల్ షెడ్‌లో మాతకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. అర్చకులు వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. వనదుర్గమ్మ మహాగౌరి గా భక్తులకు దర్శనమిచ్చింది. భారాస మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,ఏడుపాయల దేవస్థాన మాజీ చైర్మన్ బాలాగౌడ్,నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబి గూటికి కృష్ణమూర్తి సిరిగిరి

**– ఆహ్వానించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**కొండాపూర్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**
మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి గులాబీ గూటికి చేరారు. మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మల్కాపూర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన అభివృద్ధిని చూసి చాలామంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కొండాపూర్ మండలంలోని జెడ్పిటిసి, ఎంపీపీ పీఠాలను కైవసం చేసుకుని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు కు కానుకగా ఇవ్వాలని కోరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు యూరియా కొరత లేకుండా ఆటో డ్రైవర్‌కి డబ్బులు ఇచ్చి పంపిస్తే రైతుల వద్దకు యూరియాను తీసుకొచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. మళ్ళీ అలాంటి రోజులు రావాలంటే గులాబీ జెండా మండలంలో రాష్ట్రవ్యాప్తంగా ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మన బిన్ ఫౌండేషన్ అధినేత ముఖీం,కొత్తగడి అమర్నాథ్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, జడ్పిటిసి సభ్యులు పద్మావతి పాండురంగం, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఎండి రుక్కుద్దీన్, మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాందాస్, శ్యామ్ రావు, మాజీ సర్పంచులు ప్రకాశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీహరి, జైరాం, ప్రభు దాస్,ప్రేమనందం, శేఖర్,నాయకులు రవీందర్ నరేందర్, లింగ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజ

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్30(జనం సాక్షి) :**
విజయదశమిని పునస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూజలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పాల్గొని ఆయుధ, వాహనలకు పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి, ప్రజలకు ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.శంకర్, గద్వాల డి.ఎస్పీ. మొగిలయ్య,సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు,ఆర్.ఐ.లు వెంకటేష్,హారిఫ్, గద్వాల సిఐ శ్రీను,సి.సి.ఎస్ సి.ఐ.నాగేశ్వర్ రెడ్డి,ఆర్.ఎస్.లు, సాయుధ సిబ్బంది పాల్గొన్నారు.









# అంబరానంటిన బతుకమ్మ సంబరాలు





**26 అడుగుల బతుకమ్మ అలంకరణ**

**ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు**

**టీజీఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**

సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువు కట్టపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నేతృత్వంలో విద్యుత్ క్రాంతుల మధ్య బతుకమ్మ బతుకమ్మ వేడుకలు అంబరానంటాయి. బతుకమ్మ వేడుకల్లో టీజీఐఐ సీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కుమార్తె జయ రెడ్డి గుణ చైతన్య రెడ్డిల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు, తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ సంబరాలు ప్రజలు భారీ ఎత్తున బతుకమ్మలు తీసుకు వచ్చి బతుకమ్మ లను గంగమ్మ ఒడికి చేర్చారు. రాష్ట్రంలోని బతుకమ్మ వేడుకలను సంగారెడ్డి పట్టణంలోని ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాలు టిజిఐఐసి చైర్మన్ జగ్గారెడ్డి నిర్మల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

**తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల**

**వనపర్తి సెప్టెంబర్ 30 జనం సాక్షి**

తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సెర్ప్, మెప్మా, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తోపాటు జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల హాజరయ్యారు. తీరొక్క పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మ ప్రతిమలకు కలెక్టర్,ఎస్పీ పూజలు చేసారు. బతుకమ్మ చుట్టూ మహిళలు,చిన్నారులు బొడ్డెమ్మలు వేసి ఆడిన ఆటలు ఎంతో ఆకర్షించాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ సైతం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరిని ఉత్సాహపరిచారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ అని తెలిపారు.

**ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**సదాశివపేట సెప్టెంబర్ 30(జనం సాక్షి)**

పట్టణంలోని 23 వ వార్డు దత్తాత్రేయ నగర్ కాలనీలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. వార్డులోని మహిళలు అందరూ వివిధ రకాల పూలతో తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ ను పేర్చి, పూజలు నిర్వహించి మహిళలందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో కోలాటాలతో బతుకమ్మ సంబరాలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సతీమణి చింతా అరుణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వార్డ్ మాజీ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ అంటే తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగురంగుల పూలను ఒకే దగ్గర చేర్చి బతుకమ్మను పేర్చి పూల పండుగ అని అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అర్జున్ గౌడ్, చిక్కుల మల్లేశం, వార్డు పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

**వైభవంగా బతుకమ్మ సంబరాలు**

**రాయికోడు,సెప్టెంబర్ 30,(జనం సాక్షి) :** మండల పరిధిలోని జంబిగికే తదితర గ్రామాల లో బతుకమ్మ పండుగ సంబరాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి తమ తమ ఇంటి వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించి సాంప్రదాయమైన పువ్వుల తో బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అనంతరం సామూ హికంగా బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటం, ఆటలు ఆడుతూ సంబరాలను జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మహిళలతో పాటు ఆయా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు**

**రేగోడు, సెప్టెంబర్30 (జనంసాక్షి) :**

మెదక్ జిల్లా రేగోడ్ మండల పరిధిలోని జగిర్యాల గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళలు తీరొక్కపూలతో రంగురంగులతో అందంగా అలంకరించి పేర్చి బతుకమ్మ ఆటలు పాటలు పాడుతూ ఆడారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకొని వెళ్లి సమీపంలోని చెరువు, కుంటలల్లో నిమజ్జనం చేశారు. అనంతరం వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

**మెదక్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**

**పాల్గొన్న మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి**

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):**

సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో బతకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. రామాలయం ప్రధాన అర్చకుడు భాష్యం మధుసూదన చారి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ మహిళా కౌన్సిలర్లు,మహిళలు కలసి గౌరమ్మకు పూజలు చేశారు. ఈ బతుకమ్మ









వేడుకల్లో పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం స్థానిక చెరువుల్లో పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా' అంటూ వీడ్కోలు పలికి, ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ మహిళా కౌన్సిలర్లు సులోచన ప్రభు రెడ్డి, విజయలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్ మాయ. మల్లేశం, నాయకులు లింగారెడ్డి, గడ్డమీద కృష్ణ గౌడ్, ఏనుగుల. రాజు, మేడిశెట్టి.శంకర్, ఇస్మాయిల్,మోహన్ నాయక్, శ్రీను నాయక్, స్వామి నాయక్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ**

**మొగుడంపల్లి, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):**

మండల పరిధిలోని ఔరంగానగర్, గౌసాబాద్ గ్రామాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు . తెలంగాణ సంస్కృతిని చాటే బతుకమ్మ పండుగ ప్రతి ఇంటిలో భోగభాగ్యాలను కలిగిస్తుం దన్నారు. కులాల, మతాలకతీతంగా అందరూ కలిసి చేసుకునే బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరికి ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

**తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి, బతుకమ్మకు ప్రత్యేక స్థానం**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):**

తెలంగాణ సంస్కృతిలో ప్రకృతిలో లభించే పూలను బతుకమ్మగా పేర్చి దేవతగా పూజించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి రోజుకు ఒక తీరుగా పూజించి ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ వేడుక అని అన్నారు.

**అజ్జమర్రిలో సద్దుల బతుకమ్మ సంబరాలు**

**చిలప్ చేడ్,30సెప్టెంబర్ జనంసాక్షి :** మండలంలోని అజ్జమర్రి గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా మహిళలు తీరోక్క పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామంలోని ప్రధాన కూడలిలోకి ఆడపడుచులు బతుకమ్మలను చేర్చి పోయి రావమ్మ గౌరమ్మ గంగమ్మ చెంతకు అంటూ ఆడపడుచులు బతుకమ్మ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం సమీప చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేసి మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.







# శాంతి సౌభాగ్యాలు విలసిల్లాలి

– ఆయుధ పూజ నిర్వహించిన ఎస్పీ రావుల గిరిధర్







**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 30 జనంసాక్షి**

నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళ వారం దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించు కొని, విజయదశమి పర్వదినం సందర్భంగా నవరాత్రి వేడుకల్లో దుర్గాష్టమి సాయుధ దళ పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సతీమణి అపర్ణ పోలీసు అధికారులతో కలిసి పోలీసులు విధులలో వినియోగించే ఆయుదాలకు, వాహనాలకు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ , వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి , వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ,రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, సురేందర్, మగ్దూం బారి, జిల్లాలోని ఎస్సైలు, సాయుధ దళ పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**సాయుధ పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజ**

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**

దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా సాయుధ పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజ, మోటర్ వెహికల్ సెక్షన్‌లో వాహన పూజలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సంగారెడ్డి అదనపు ఎస్పీ రఘు నందన్ రావ్ డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎ.ఆర్. డియస్పి నరేందర్, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావ్, డానియెల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఎ.ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'దాపటెద్దు' పుస్తకావిష్కరణ

**నంగునూరు, సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**

ప్రతి ఒక్కరు రైతులకు చేయూత నివ్వాలని, రైతులే నిజమైన శాస్త్రవేత్తలని,రైతుల నేపథ్యం గురించి పుస్తకాలు వ్రాయడం ప్రస్తుత సమాజానికి చాలా అవసరమని రైతు సేవకులు,సామాజిక కార్యకర్త పులి రాజు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లోని ముంద్రాయి వ్యవసాయ క్షేత్రంలో మంగళ వారం అక్షర సేద్యం ఫౌండేషన్ దశమ వార్షికోత్సవం జరిగింది. సందర్భంగా భైతి దుర్గయ్య వ్రాసిన "దాపటెద్దు" కథల పుస్తకాన్ని ఎద్దుల మధ్య,ఎడ్లబండి ముందు ఆవిష్కరించారు. ప్రముఖ బాల సాహితీవేత్త గరిపెల్లి అశోక్ భైతి దుర్గయ్య వ్రాసిన బాలల కథల పుస్తకం "అరుగుబడి "ని ఆవిష్కరించి మాట్లాడుతూ బాలల కథలు సిలబస్ లో భాగమేనని, బాలల మంచి నడవడికి కథలు ప్రధానమని అన్నారు. అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు వార్షిక నివేదికను సమర్పించారు.ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి,బాల సాహితీవేత్త పెండోట వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది వర్కోలు రాజలింగం, ఉపాధ్యాయులు



తోరటి రఘురంజన్,అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రతినిధులు దూదికట్ల నరేందర్, మ్యాన లలిత,గుజ్జు అశోక్ కుమార్,రంగు నవీన్,భైతి అనిల్ కుమార్,వేల్పుల కవిత, ఉపాధ్యాయులు సత్యలక్ష్మి, మల్లిఖార్జున, భిక్షపతి, పర్శరాములు రాజగోపాల్ పేట ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు శ్యామల, ప్రదీప్, ప్రణయ్, మహేశ్, శేఖర్, మహేశ్ రైతులు పాల్గొన్నారు.

## దేశభక్తి సేవాభావం ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**- అమరేంద్ర ప్రసాద్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ**

**నంగునూరు సెప్టెంబరు 30 (జనం సాక్షి) :** దేశభక్తి, సేవాభావం పెంపొందించి భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడేందుకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం నిరంతరం కృషి చేస్తోందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ అమరేంద్ర ప్రసాద్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో మంగళవారం స్వయం సేవకులు గ్రామ ప్రధాన వీధులలో కవాతు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ అమరేంద్ర ప్రసాద్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో సంభవించిన విపత్తుల సమయంలో ఆర్ఎస్ఎస్ చేసిన సేవలు వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు కండ కార్యవాహ రాగుల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేని క్లినిక్ సీజ్

**ఝరాసంగం సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** అనుమతులు లేకుండా అల్లోపతి వైద్యం చేస్తున్న మహాపాలి క్లినిక్కు సంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ నాగనిర్మల సీజ్ చేశారు. మంగళవారం ఝరాసంగం మండల కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆర్ఎంపీ అద్వర్యంలో నిర్వహిస్తున్న క్లినిక్లో అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీ క్లినిక్లో బెడ్లు ఏర్పాటు చేసి రోగులను అడ్మిట్ చేసుకుని అనుమతి లేని అల్లోపతి వైద్యం చేయడం వైద్య ఆరోగ్య శాఖ నియమాలకు విరుద్ధమని అంతే కాకుండా క్లినిక్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడం గమనించామని అందుకే మహాపాలి క్లినిక్కు సీజ్ చేయడం జరిగిందన్నారు. అక్కడి నుండి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ల్యాబ్ను పరిశీలించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ఆమె వెంట స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రమ్య, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.






## సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారి సమీక్ష

**వీపనగండ్ల, అక్టోబర్ 1 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మెడికల్ నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు నెలవారీగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిపిస్తూ డ్రైడే కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా,మెదడువాపు నివారించవచ్చని సూచిం చారు. త్రాగే నీరు కలుషితం కాకుండా కాచి చల్లార్చి తాగాలని సూచించారు. అత్యవసర సమయంలో ఆస్పత్రి సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. విధుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.మాత,శిశు సంరక్షణ గురించి జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాల విషయంలో వారివెంటే ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని, గర్భవతుల నమోదు మొదటి దశలోనె గుర్తించాలని, తగిన పరీక్షలు, జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమం లో కలమ్మా హెచ్ఎస్, రాఘవేందర్ డిఈఓ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సిబ్బంది బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

## మేరా దేష్ పహలేలో నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(జనం సాక్షి):**

హైద్రాబాద్ లో మంగళవారం జరిగిన ప్రధాని నరేంద్రమోడీ మేరా దేశ్ పహలే కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు,ఎంపిలు,ఎమ్మెల్యేలు రాష్ట్ర పడదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ముందు దేశం తరువాత పార్టీ ఆ తరువాతే కుటుంబం అన్నారు. ఏ స్వార్థం లేకుండా పని చేయాలని అదే స్ఫూర్తితో ప్రధాని పని చేస్తున్నారనీ ఆతన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## మహిళలకు షీ టీంపై అవగాహన సదస్సు

**చిలప్ చేడ్,30సెప్టెంబర్ జనంసాక్షి :** మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో మంగళవారం నాడు బతుకమ్మ పండుగను జరుపుకుంటున్న సందర్భంగా మహిళలకు షీ టీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.షీ టీం పై ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు.గుడ్ టచ్,బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా వేధింపులు,మహిళల అక్రమ రవాణా,బాలల దుర్వినియోగం,బాల్య వివాహాలు,బాల కార్మికులు,పని వేధింపుల,సైబర్ క్రైం సైబర్ వేధింపుల వంటివి జరిగితే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫోన్ చేయాలనీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ గంగామణి, తాజా మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి, పాపయ్య, విష్ణు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# తిర్మల్ దేవుని పల్లి బి కోల్లంపల్లి అప్రోచ్ రోడ్డుకు ఎంపి ప్రతిపాదన

- బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(జనం సాక్షి):** నారాయణపేట మండలం తీర్మల్ దేవుని పల్లి నుంచి కొళ్ళంపల్లి 6 కిలోమీటర్ల అప్రోచ్ రోడ్డుకు ప్రతిపాదనలు వెంటనే తయారు చేసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పంచాయితీ రాజ్ అధికారులను ఎంపి డికె.అరుణ ఆదేశించినట్లు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పి శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల ఆగ్రామంలో ఎంపి పర్యటించినప్పుడు గ్రామస్తులు ఎంపి దృష్టికి ఈ ప్రతిపాదన తీసుకువచ్చారని తెలిపారు. అలాగే టెలిఫోన్ సిగ్నల్ సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని సిగ్నల్ ఏర్పాటుకు కృషి కోరారని అందుకు స్పందించిన ఎంపి అరుణ మ్మ సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిపారు.

## 'స్థానిక' ఎన్నికల్లో సిపిఎం పోటీ

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మానిక్




**కొండాపూర్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేయడం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేలా మాణిక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమెల మాణిక్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థ ఎన్నికలలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందనీ నిరంతరము పోరాటాలలో ముందు నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ప్రజల పక్షాన సిపిఎం పార్టీ ప్రజల వైపున నిరంతరము సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కై నిరంతరం పోరాటాలు చేసి విజయాలు సాధించారు. ప్రజలలో ఎక్కడ కష్టం వచ్చినా అక్కడ మేమున్నామంటూ ఎర్ర జెండా నిలబడి ధైర్యం ఇస్తుందన్నారు.ఎర్రజెండా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎర్ర జెండాను ఆదరించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబురావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య,అప్పారావు,శాఖ కార్యదర్శులు ఆంజనేయులు,రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**చారకొండ, సెప్టెంబర్ 30 (జనంసాక్షి)** మండలంలోని జేపల్లి గ్రామానికి చెందిన వంకేశ్వరం వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం ఉప్పల చాటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. వెంకటయ్య మృతి చెందిన విషయం జేపల్లి బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గ్రామ నాయకుల ద్వారా ఉప్పల చాటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 75 కిలోల బియ్యం సాయంగా పంపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు వెలిజాల వెంకటేష్,సెమలిగుట్ట తండా యూత్ లీడర్ మణిరామ్,ఉప్పల వెంకటేష్ యువసేన మున్నా రాథోడ్,మాజీ వార్డ్ సభ్యులు జైపాల్ నాయక్,పవన్ నాయక్,మహేష్ పాల్గొన్నారు.

## 100 ఏండ్ల రావి చెట్టునేలకొరిగిన మహావృక్షం



**మల్దకల్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి)** గత కొంతకాలంగా కురుస్తున్న వర్షాలతో మహా వృక్షం నేలకొరిగింది.సుమారు 100 ఏళ్ల నాటి రావిచెట్టు మంగళవారం ఉదయం నేలకొరిగింది. ఈ ఘటన మంగళవారం మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఎన్నో సంవత్సరాల క్రింద నాటిన మొక్క నేడు మహా వృక్షమై ఎన్నో పక్షులకు,ఎంతో మంది మనుషులకు ఆశ్రయమిస్తూ వచ్చింది.వేసవికాలంలో గ్రామ స్తులు చలువనీడ నిస్తున్న మహా వృక్షం నేలకొరగడంతో గ్రామస్తులు ఆవేదనకు గురయ్యారు. ఈ మహా వృక్షం కింద జ్ఞాపకాలను మదిలో నెమరువేసుకుంటూ విచారవ్యక్తం చేశారు.

## అమల్లోకి ఎన్నికల కోడ్ ఫ్లెక్సీలు బ్యానర్ల తొలగింపు

**చారకొండ, సెప్టెంబర్ 30( జనంసాక్షి)** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ అమల్లోకి వచ్చింది.తొలుత జరిగే పరిషత్ ఎన్నికలను రెండు దశల్లో ఆ తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెల్లడించారు. దీంతో కోడ్ ఫ్లెక్సీలు బ్యానర్లు ఉండకూడదు. మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను బ్యానర్లను గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్ తన సిబ్బందితో కలిసి గోడల పై రాతలను చెరిపేశారు.




## నెల రోజుల పాటు పోలీసు యాక్ట్

- జిల్లా యస్పి పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 30(జనం సాక్షి) :** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు అనగా అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్పి పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ గారు సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# చేసిన మంచితో పది తరాలకు మేలు జరగాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 30(జనం సాక్షి):** మనం చేసిన మంచితో పది తరాలకు మేలు జరగాలి అని మహ బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అరుంధతి ఉద్యోగ బంధు సేవాసమితి ఆధ్వర్యంలో మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులలో ఉచిత సీట్లు సాధించిన విద్యార్థులకు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1,2లలో విజయం సాధించిన వారికి అరుంధతి భవనంలో ఏర్పాటు చేసిన ప్రతిభా పురస్కారం మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాలను, పురస్కార గ్రహీతలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ మంచి పని కావాలన్నా ఎవరో ఒకరు తొలి అడుగు వేయాల్సిందే అని అన్నారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేస్తానని ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టుకోవడం జరిగిందని, రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ ఉన్న ప్రతిష్టాత్మకమైన ఉన్నత విద్యా సంస్థలు మన మహబూబ్ నగర్ కు తెస్తామని ఎన్నికల సందర్భంగా చెప్పానని , అందులో భాగంగా మన మహబూబ్ నగర్ కు ఐఐటి కళాశాలను తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ, పాలమూరు యూనివర్సిటీ ఏర్పాటు లో సైతం తన ప్రమేయం ఉందన్నారు. నాడు నిధుల లేమితో సతమతమవుతున్న పాలమూరు యూనివర్సిటీకి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తీసుకొచ్చి అదే వేదికపై 18 కోట్ల రూపాయలను యూనివర్సిటీకి ఇవ్వాలని అడిగి, ఒప్పించి వాటిని మంజూరు చేయించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు యూజిసి నుంచి 100 కోట్ల రూపాయలు మన పాలమూరు యూనివర్సిటీకి తెచ్చామని, దాని ద్వారా ఇంజనీరింగ్, లా కళాశాల భవనాలు నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు. అంచెలంచెలుగా మహబూబ్ నగర్. జనరల్ ఆసుపత్రి ని పెంచి, మెడికల్ కళాశాలగా నాడే ప్రపోజల్స్ పంపించామని, మెడికల్ కళాశాల ఏర్పాటుకు నాటి జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి తిరుమల హిల్స్ లో 25 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది అని ఆయన చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏర్పడిన మొట్టమొదటి మెడికల్ కళాశాల మన మహబూబ్ నగర్ మెడికల్ కాలేజీ అని ఆయన తెలిపారు. మన మహబూబ్ నగర్ బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండదని పునరుద్ఘాటించారు. ఎవరైనా ఉన్నత చదువులు చదువుకోవాలంటే మన మహబూబ్ నగర్ కే రావాలని ఆయన అన్నారు. కోరి తెచ్చుకున్న మన మహబూబ్ నగర్ ఐఐటి కళాశాలలో 40 నుంచి 50 శాతం విద్యార్థులు మన ఉమ్మడి జిల్లా వారే ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తనకు చదువు తప్ప ఏది ముఖ్యం కాదన్నారు. మన మహబూబ్ నగర్ డిఎన్ఎ లోనే చదువుల తల్లి సరస్వతీ దేవి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే సంకల్పంతో శతశాతం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. పది సంవత్సరాలు మనం విద్య మీద ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అయితే మహబూబ్ నగర్ పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఎడ్యుకేషన్ అంటే ఎవరికైనా మహబూబ్ నగర్ గుర్తుకు రావాలని ఆయన అన్నారు. అనంతరం ప్రతిభా పురస్కారాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నవనీత, యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంజీవరెడ్డి, జి.హన్మంతు , ఎల్ రాములు, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ జె రామోహన్, డాక్టర్ సామ్యేల్, డాక్టర్. విజయకాంత్, రజినీ కాంత్, నర్సింహులు, సాయినాథ్,వర్ధమాన్ బాలవీర్ , తిప్పన్న, మల్లన్న, జి.యాదయ్య, రామచంద్రయ్య, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు